813) దేసాక్షి / అమీర్కల్యాణి

ప॥ వెన్నముద్దకృష్ణుడు వేవేల చేతలవాడు। పిన్నవాడై వున్నవాడు బిరుదైన బాలుడు॥

చ॥ బాలెంతచన్ను గుడిచి బండివిరుగగదన్ని। గాలిరక్కసుని ములుగగ మోది।
రోలగట్టువడి యట్టె రూఢిగా మద్దిమాకుల। గూలదొబ్బె తొల్లి వీడె గుట్టుతోడి బాలుడు॥

చ॥ కొండ గొడుగుగ బట్టిగోకులమునెల్ల గాచి। మెండగుగొల్లెతలతో మేలమాడి।
అండనే నోరుదెరచి యశోదకు లోకములు। దండిగా జూపె నితడె దంటయైన బాలుడు॥

చ॥ పరమేష్ఠికి మారొడ్డి పసిబాలకుల దెచ్చి। ధర బదారువేలుకాంతల బెండ్లాడి।
ఇరవై శ్రీవేంకటాద్రి నిందరికి వరాలిచ్చి। సిరితో వెలసె నిదె చెలువపుబాలుడు॥